# మనకు ఒక సమస్య ఉన్నది

### మనము ఉండవలసిన
### దేవుడు కోరుకొనే మార్గము!



+ పరిశుద్ధత
- పాపము
= జీవము

“మీరు పరిశుద్ధులై యుండవలెను. మీ దేవుడనైన యెహోవానగు నేను పరిశుద్ధుడనై యున్నాను.” *(లేవీయకాండము 19:2)*

“ఆలాగు చేయుము (నీ దేవుని, నీ పొరుగువానిని పరిపూర్ణముగా ప్రేమించుము) అప్పుడు జీవించెదవు.” *(లూకా 10:28)*

### మనమున్న విధానములో దేవుడు మనలో ఏమి చూచుచున్నాడు!



- పరిశుద్ధత
+ పాపము
= మరణము

“అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు.” *(రోమీయులకు 3:23)*

“మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను.” *(యెషయా 59:2)*

“పాపము వలన వచ్చు జీతము మరణము.” *(రోమీయులకు 6:23)*

# మన సమస్యలకై మానవుడు కల్పించిన చిట్కాలు

“నేను చెడ్డ పనులకన్నా మంచి పనులు ఎక్కువ చేస్తాను.”





“నేను ఎక్కువ శ్రమ పడతాను.”

“నన్ను నేను ఇతరులతో పోల్చుకుంటాను.”



“ఒకని మార్గము వాని దృష్టికి యథార్థముగా కనబడును అయినను తుదకు అది మరణమునకు చేరును.” *(సామెతలు 16:25)*

“ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు, ఒక ఆజ్ఞ విషయములో తప్పిపోయినయెడల, ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధియగును.” *(యాకోబు 2:10)*

# దేవుని పరిష్కారము - గొప్ప మార్పిడి

## యేసు

నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్ల.” *(1 పేతురు 1:19)*




“ఆయనే నిజమైన దేవుడును నిత్యజీవమునై యున్నాడు.” *(1 యోహాను 5:20)*

“యెహోవా మనకు నీతి.” *(యిర్మీయా 23:6)*




“ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల.” *(యోహాను 1:29)*

“యెహోవా మన యందరి దోషమును అతనిమీద మోపెను.” *(యెషయా 53:6)*

“మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను.” *(2 కొరింథీయులకు 5:21)*

# దేవుని బహుమానము - నిత్యజీవము

## కృపచేత

“మనము నీతిని అనుసరించి చేసిన క్రియలమూలముగా కాక, తన కనికరము చొప్పుననే...... మనలను రక్షించెను.” (తీతుకు 3:5).

“ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము.” (రోమీయులకు 6:23).

## విశ్వాసము ద్వారా

“కుమారునియందు విశ్వాసముంచువాడే నిత్యజీవముగలవాడు, కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచి యుండును.” (యోహాను 3:36)

“మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే.” (ఎఫెసీయులకు 2:8)

## ఆయన మాటవలన

“వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును.” (రోమీయులకు 10:17)

“సువార్త .......నమ్ము ప్రతివానికి, ......రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది.” (రోమీయులకు 1:16)

## సంస్కారముల ద్వారా

“తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను .... రక్షించెను.” (తీతుకు 3:5)

“పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము.” (మత్తయి 26:26-28)




# దేవుని దీవెనలు - నూతన జీవము




“గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితిని.” (యోహాను 10:10)

“దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తు యేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియై యున్నాము.” (ఎఫెసీయులకు 2:10)

“మీరికమీదట పరజనులును, పరదేశులునై యుండక ............ దేవుని యింటివారునై యున్నారు.” (ఎఫెసీయులకు 2:19)

“ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును.” (మత్తయి 11:28)

“ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘ శాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము.” (గలతీయులకు 5:22-23)

“ఆపత్కాలమున నీవు నన్నుగూర్చి మొఱ్ఱపెట్టుము.
నేను నిన్ను విడిపించెదను.” (కీర్తనలు 50:15)

**గమనిక:** మంచి పనులు క్రైస్తవులనుగా చేయవు, కాని క్రైస్తవులు మంచి పనులు చేయుదురు.

CELM Outreach Resources



# గొప్ప మార్పిడి